# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 31.08.2018.

## మోటారు సైకిళ్ళను మారు తాళాలతో దొంగిలించే ఐదుగురు నిందితుల అరెస్ట్

### *వారి వద్ద నుండి రూ.2.05 లక్షల విలువైన 10 మోటారు సైకిళ్ళు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు అనుమానాస్పద వ్యక్తులు మరియు పాత నేరస్థుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.31.08.2018న సిసిఎస్ పోలీసులు అందిన సమాచారం మేరకు విజయవాడ విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వేరు వేరు ప్రాంతాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులు మరియు ఒక జువనైల్‌ను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో జల్సాలకు అలవాటుపడిన ఐదుగురు నిందితులు సులబంగా డబ్బు సంపాదనకు మోటారు సైకిళ్ళ చోరీలను ఎంచుకుని, పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ళను మారు తాళాలతో దొంగిలించినట్లు వెల్లడైంది. ఈ నేపధ్యంలో నలుగురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు జువైనల్‌ను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు రూ.2.05 లక్షల విలువైన 10 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

1) వించిపేట గాంధీబొమ్మ ప్రాంతానికి చెందిన 19 సం॥ల నిందితుడు పాత నేరస్థుడు కాగా ఇతనిపై గతంలో మోటారు సైకిళ్ళ దొంగతనాలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. చెడు వ్యసనాలకు అలవాటుపడిన నిందితుడు డబ్బు కోసం 1) భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మరియు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 4 మోటారు సైకిళ్ళను మారు తాళాలతో దొంగిలించాడు. నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 4 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

2) కొత్తపేట శ్రీనివాస్ మహల్ కొండ ప్రాంతానికి చెందిన 19 సం॥ల నిందితుడు రోల్డ్‌గోల్డ్ పని చేస్తూ, జల్సాలకు అలవాటుపడి సులబంగా డబ్బు సంపాదించేందుకు మోటారు సైకిళ్ళను దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో నిందితుడు నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మరియు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 2 మోటారు సైకిళ్ళను చోరీ చేయడం జరిగింది. నిందితుడిని అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి 2 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

3) కొత్తపేట గొల్లపాలెంగట్టుకు చెందిన 19 సం॥ల నిందితుడు వడ్రంగి పని చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటుపడ్డాడు. వచ్చే ఆదాయం జల్సాలకు చాలకపోవడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన 2 మోటారు బైక్‌లను మారు తాళాలతో దొంగిలించడం జరిగింది. విచారణ చేపట్టిన సిసిఎస్ పోలీసు వారు నిందితుడిని గుర్తించి అతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన 2 మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

4) రామలింగేశ్వరనగర్‌కు చెందిన 25 సం॥ల నిందితుడు. సులబంగా డబ్బు సంపాదించేందుకు పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మోటారు సైకిల్‌ను చోరీ చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన సిసిఎస్ పోలీసులు అతని వద్ద నుండి చోరీ చేసిన మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

5) గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన 18 సం॥ల జువైనల్ చెడు వ్యసనాలకు అలవాటుపడి మోటారు సైకిళ్ళ దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన-1 మోటారు సైకిల్‌ను మారు తాళాలతో తస్కరించడం జరిగింది. జువైనల్‌ను అదుపులోకి తీసుకున్న సిసిఎస్ పోలీసులు అతని వద్ద నుండి దొంగిలించిన మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--